# Hearty Birthday wishes to

# Rev. Dr. Acharya RRK Murthy garu

***And you shall have joy and gladness, and many shall rejoice at his birth. Luk 1:14***
***Rejoice ye in that day, and leap for joy: for, behold, your reward is great in heaven. Luk 6:23***

E U C F

## United Evangelical Christian Fellowship (UECF)

*is an Inter-Denominational Asian Indian Christian Church started by Asian Indians.*
*We welcome everyone to come, worship and be Blessed!*

*We meet every Sunday evening at 5:30 PM for an inspiring Praise and Worship Service based on solid Biblical teachings. We have adult Bible studies, a Sunday School for children and Sacraments on 4th Sunday of every month.*

*UECF seeks to minister to spiritual and temporal needs within the congregation, the community, and the world at large, consistent with standards of biblical teaching.*

*WWW.UECF.NET is a popular Christian website and a gateway to Telugu Christian Songs, Indian, Hindi, Tamil, Malayalam, Kannada, Gujarati, English Christian Audio Songs, Daily Devotions and other useful Bible resources.*

| President | Vice President | Secretory | Treasurer |
|---|---|---|---|
| Mr. Joshua(Phani) Pilli | Mr. Clement Myla | Mr. Vinod Nakka | Mr. Ravi Rapaka |
| **732-476-8899** | **848-248-2771** | **732-690-4985** | **248-635-2359** |

Senior Honorary Pastor
Rev. Dr. David Ravinder

Honorary Pastor
Rev. David Davis

SOUVENIR

ప్రత్యేక సంచిక

ఏప్రిల్ 2008

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక



దైవజనులు ఆచార్య ఆరార్కేమూర్తి గార్కి
80వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు

# Anil World Evangelism

*touching the lives......*

ప్రియ సోదరులు దేవసహాయం గారికి,

శుభములు. 2008 ఫిబ్రవరి 29 తో ఆచార్య ఆరార్కే గారు 80 వ జన్మదినోత్సవం సంధర్భంగా మీరు ఏర్పాటు చేసిన ప్రత్యేక కృతజ్ఞతాసభ, స్పందన ప్రత్యేక సంచిక విషయం తెలియ జేశారు. మీకు నా ప్రత్యేక వందనాలు.

ఈ సందర్భంగా దైవజనులు ఆచార్య ఆరార్కే గారికి నా ప్రత్యేక శుభాకాంక్షలు, ప్రభువునందు వందనాలు  తెలియజేస్తున్నాను.

ఆంధ్రులకు దేవుడిచ్చిన వరం ఆరార్కే గారు

ఆచార్య ఆరార్కే మూర్తి గారిని ఓ బ్రాహ్మణ కుటుంబం దేవుడు రక్షించి, తెలుగు ప్రజలకు వరంగా ప్రసాదించాడు అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఆరార్కే గారు ఘనమైన దేవుని సేవను జరిగించారు. నేను ప్రభువును తెలుసుకున్న మొదటి రోజుల్లో వారి రేడియో సందేశాలు ఎంతో ఆసక్తితో ఆలకించేవాణ్ని.

ఆ మధ్యన మనం మాట్లాడుకుంటూ చెప్పకున్నట్లు ఆరార్కే గారు దేవుడు అగ్ని నుండి తీసిన కొరివి. దేవుడు ఆచార్యులకు ఇంకా మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించి, ఇంతకాలం చేసిన సేవకంటే ఇంకా ఘనమైన సేవ దేవుడు వారిద్వారా జరిగించాలని దైవజనుని కోసం ప్రత్యేకంగా ప్రార్ధిస్తూ... మరో సంవత్సరాన్ని దయాకిరీటంగా దయచేసిన ప్రభువు చూపిన ఆశీస్సులన్నిటికోసం మీ అందరితో కలిసి నేనూ ప్రభువును స్తుతిస్తున్నాను. ప్రార్ధిస్తున్నాను.

దైవజనునికి మరో మారు జన్మదినోత్సవ శుభాకాంక్షలు.

ప్రభువు పరిచర్యలో

బ్రదర్ యం. అనిల్ కుమార్



సంపాదకీయం

# నా కాలగతులు...

కాలము కదలిపోతోంది. నిరంతరమూ కదిలిపోవటం కాలానికి దేవుడిచ్చిన ఆదేశం. అంచేత సహజ ప్రవృత్తి కలిగి కాలం కదిలిపోతూనే వుంటుంది. భవిష్యత్తుకాలం నిగూఢమైనది. కాలగర్భంలో దాగివున్న ఘటనలు పొంచి ఉన్న పరిమాణాలు మనకు ఊహకు అతీతం. అందుకే దావీదు భక్తుడు వాక్కుచ్చాడు. "నా కాలగతులు నీ చేతిలో ఉన్నాయి." అయితే ఈ రోజున సగటు మానవుడు తన భవిష్యత్తును తెలుసుకోవాలనే అత్యాశతో తప్పటడుగు వేస్తున్నాడు. ముందున్న కాలపు పొరల్లో ఏమి దాగి వుందో తెలుసుకోవాలను కోవటం వృథా ప్రయాస! ఉన్నపాటున నీ జీవితాన్ని ప్రభువుకు అప్పగిస్తే ఆయన నీ చేయిపట్టుకుని నడిపిస్తాడు. "శాంతికరమైన జలముల చెంత ఆయన నన్ను నడిపిస్తున్నాడు". అంటూ దావీదు మహారాజు దేవుణ్ణి కీర్తించాడు కదా!

గమనించండి. నిన్నటినుంచి ఈ రోజు పుడుతుంది. రేపటికి ఈ రోజు నిన్న అవుతుంది. ఇదో విచిత్రకాల చక్రపరిభ్రమణం. అది అనవరతం అలా సాగిపోతూనే వుంటుంది. కష్ట సుఖాలు, దుః ఖబాధల సంగమం ఈ జీవితం. అయితే క్రీస్తునాథుడు జీవితయాత్రలో మనతో నుండే దేవుడు. ఆయనే మన నిరీక్షణాస్పదము. ఆయన పునరాగమనం - మన శుభప్రద నిరీక్షణ!

మన ఆధ్యాత్మిక జీవితపు అభివృద్ధి ఆశల పుష్పాలు వాడకుండా వాక్యమనే ఉత్సాహపు ఉదకం జల్లుకుంటూ ముందుకు సాగిపోవాలి. క్రీస్తునందు బ్రతికి ఇతరులను బ్రతికిద్దాం. క్రీస్తునందలి బ్రతుకు "క్వాలిటి" క్రీస్తునందు జీవితాన్ని నిండుగా అనుభవిద్దాం. జీవితమంటే అదొక కృపా సంస్కారం. ఇతరుల గాయాలు మాన్పే ప్రేమ మనకు కావాలి. పరార్థమై జీవించాలి. యేసు మనిషికి కావాలి. ఆయన జీవితశైలి మనది అవ్వాలంటే ఆయన యందే నిలిచి వుండాలి.

క్రైస్తవం మతం కాదనీ, అది క్రీస్తు ప్రతిపాదించిన జీవిత విధానమని మనం రుజువు చేయాలి. 2 కొరింథి 3:18 మనమందరము ముసుగులేని ముఖముతో ప్రభువు మహిమను అద్దమువలె ప్రతిఫలించాలి. మనం" యేసు అద్దములం" ఆయన మనలోకి చూస్తే ఆయనకు మనం కాదు, ఆయన ప్రతిఫలకమే కనిపించాలి! అదే జీవితమంటే!!



దైవాశీస్సులతో క్రీస్తునందు

మనలో మాట

# ఇంత వరకూ....

మా ప్రియ పాఠకులకు ప్రభువైన యేసు క్రీస్తు నామమున శుభాకాంక్షలు. మరో మాసం మన స్పందన ద్వారా మిమ్మును కలుసుకునే ఈ భాగ్యానికై దేవునికి స్తోత్రాలు!

ఈ నెల ప్రత్యేక సంచిక సావనీర్ ఆలస్యమైంది. ఇందులో ప్రచురించిన విషయాలన్నీ సేకరించటం కోసం కొంత సమయం పట్టడం మూలకంగా జరిగిన ఆలస్యానికి క్షంతవ్యులం. పత్రిక మొదటి వారంలో అందకపోయేసరికి వందలాదికి ఫోన్ కాల్స్, ఉత్తరాలు వచ్చాయి. దీన్ని బట్టి పత్రికను మీరెంత అభిమానిస్తున్నారో అర్ధమవుతుంది.

గతంలో మీకు తెలియజేసినట్టుగా ఈ సంచిక ఆచార్య ఆరార్కే మూర్తి గారు పుట్టిన రోజు సంధర్భంగా ప్రత్యేక సావనీర్‌గా విడుదల చేస్తున్నాము. దేవుడు తన దాసుని గత 80 సంవత్సరాలు క్షేమంగా కాపాడి నూతన సంవత్సరంలో ప్రవేశపెట్టిన దేవుని కృపను బట్టి దేవునికి స్తోత్రాలు సమర్పిస్తున్నాను. తెలుగు ప్రజల ఆధ్యాత్మిక క్షేమం కోసం, సార్వత్రిక సంఘ క్షేమం కోసం దేవుడు తన దాసుణ్ణి ఎంతగానో వినియోగించి వాడుకున్నాడు.

గత 25 సం॥రాలుగా దైవజనునితో సేవలో కొనసాగటం దేవుడు వ్యక్తిగతంగా నాకిచ్చిన భాగ్యం. దైవజనుని నిరాడంబర జీవితం, దివారాత్రులు దేవుని వాక్యాన్ని ధ్యానించే లాంటి ఎన్నో మంచి ఆధ్యాత్మిక లక్షణాలు నన్నెంతో ప్రభావితం చేసినవి. గొప్ప కోసం ఈ మాటలు రాయటం లేదు గాని అమెరికాలోగాని, ఈ దేశంలో గాని అనేక చోట్ల దేవుని వాక్యాన్ని ప్రకటించిన తరువాత చాలా మంది నన్ను అడిగే ఒక ప్రశ్న, మీరు ఏ బైబిలు కాలేజీలో చదువుకున్నారు? అని ప్రతిసారి దానికి నేనిచ్చే సమాధానం రేడియో పాఠాలు, ఆచార్యుల వారి వద్ద నేర్చుకున్న అనేక ఆధ్యాత్మిక సత్యాలు. ఎవర్నయినా సుకువుగా క్షమించటం ఆరార్కే గారిలో నేను గమనించిన శ్రేష్టమయిన విషయం! నెగిటివ్ కామెంట్స్‌ను గాని, మాటలను గాని అస్సలు పట్టించుకోరు! అదేదో సామెత చెబుతారు కదా - ఏనుగు వెడుతుంటే కుక్కలు చాలా మొరుగుతాయ్, అన్నంత సులభంగా వాటిని త్రోసివేస్తారు.

నాలాంటి ఎందరో సేవకులు, యువతీ యువకులు ఆరార్కేగారి పరిచర్య ద్వారా దీవించబడ్డారు. వారి సేవను బట్టి ఎన్నో సంఘాలు ఉనికిలోనికి వచ్చాయి. ఎన్నో కుటుంబాలు కట్టబడ్డాయి. వారి వాక్య సందేశాలు వినటం, చదవటం, చూడటం మూలకంగా ఎన్నో వేల మంది ఆశీర్వదింప బడ్డారు.

ఇంత వరకూ సాయపడుతూ వచ్చిన మన దేవునికి సమస్తమైన మహిమ, ఘనత ప్రభావాలు సమర్పిస్తున్నాము. నా తరపున, నా కుటుంబం తరపున మా ఆత్మీయ తండ్రి ఆచార్య ఆరార్కే మూర్తి గార్కి పుట్టినరోజు హార్ధిక శుభాకాంక్షలు అందిస్తూ....



ఆత్మల సేవలో మీ ఎడిటర్

**దేవసహాయం దండల**



ఆచార్య ఆరార్కే గార్కి స్వాగతంపలుకుతోన్న డా॥దేవ



ట్రాన్స్‌వరల్డ్ రేడియో స్టేట్‌కోఆర్డినేటర్ బ్రి॥ బాబ్జిగారు



స్థానిక సంఘకాపరి రెవ. యోనా ప్రారంభ ప్రార్థన



డా॥ జాన్ బిల్మోరియా గారి స్తుతి ఆలాపనలు



కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా॥ దేవ



ఆరార్కే గారితో రెవ.అగస్టీన్ ఆధ్యాత్మిక అనుభవాలు



పాస్టర్ కె. యేసు పాదాలు సువార్త గానాలాపన

# ఆరార్కే పుట్టినరోజు

దేవుని మహాకృపనుబట్టి ఆచార్య ఆరార్కే గారి పుట్టిన రోజు కృతజ్ఞతా చాలా సింపుల్ గాను దేవునికి మహిమకరంగాను జరిగింది. ఇంతకు మునుపే మా పాఠకులకు తెలియజేసినట్టుగా విజయవాడలో చాలా పెద్దగా ఈ కృతజ్ఞత సభ జరిపించాలని ఆశించాము కాని మూర్తమ్మ గారి ఆరోగ్యం కొంత అనుకూలించకపోవటంతో చాలా క్లుప్తంగా ఈ కార్యక్రమం జరిగింది. హైదరాబాద్, రామాంత్‌పూర్‌లోని బాప్టిస్ట్ చర్చి సంఘం పెద్దలు, సంఘకాపరి రెవ. యోనా గారు చాలా సంతోషించి కావాల్సిన ఏర్పాట్లన్నీ చక్కగా జరిగించారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ఆహ్వాన పత్రికలు ప్రింటు చేయలేదు. కేవలం ఆచార్య ఆరార్కే గారి సేవలో దీవించబడిన కొందరు యువ దైవ సేవకులు ఈ బాధ్యతను తీసుకుని జరిపించారు.

ట్రాన్స్ వరల్డ్ రేడియో స్టేట్ కోఆర్డినేటరు రెవ. బాబ్జీ గారు ఆహ్వానపలుకులు చెబుతూ సభికులందరినీ ఆహ్వానించారు. స్థానిక సంఘ కాపరి రెవ. యోనా గారు ప్రారంభ ప్రార్ధన చేశారు. సుప్రసిద్ధ సువార్త గాయకులు డా॥ జాన్ బిల్మోరియా గారి ప్రారంభ స్తుతిగీతాలావనలతో సభ ప్రారంభమయింది. ఆ తరువాత డా॥ బిల్మోరియా గారు మాట్లాడుతూ ఆరార్కే గారు రచించిన పాటలు 75 శాతం తాను రికార్డు చేయటానికి ప్రభువు కృప చూపారని, సేవలో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని ఎంతగానో దీవించబడ్డామని సాక్ష్య మిచ్చారు. కార్యక్రమానికి డా॥ దేవ గారు అధ్యక్షత వహించారు.

ఆరార్కే గారి కుటుంబ సభ్యులలో ఆరార్కే గారి కుమరుడు పృథ్వీరాజ్ గారు, కోడలు గిరిజా గారు మనుమరాళ్లు కావ్య, నవ్య అలాగే ఆరార్కే గారి చిన్న కుమార్తె మెగూమి ప్రసన్న గారు, తన భర్త కుమార్ గారు మనుమడు ప్రవర్ హాజరయ్యారు. శ్రీమతి గిరిజా తమ మామయ్య గారికి కీర్తనలు 23.5 "నేను బ్రతుకు దినములన్నియు కృపాక్షేమములే నా



కేక్ కట్ చేయిస్తూ మెగూమి ప్రసన్న



ఆరార్కేగారి కుటుంబ సభ్యులు



మామయ్య గారికి శుభాకాంక్షలు చెబుతోన్న
శ్రీమతి గిరిజా పృధ్విరాజ్ (ఆరార్కేగారి కోడలు)



తాత గార్కి బర్త్‌డే శుభాకాంక్షలు మనమడు.
కుమార్ గారు,మెగూమిగారు(ఆరార్కేగారి చిన్న కుమార్తె)



తాతగారికి శుభాకాంక్షలందిస్తూ నవ్య



తాతయ్య గారితో ఏం ముచ్చటిస్తావ్,ప్రవర్ ?
ఆరార్కే గారి మనుమడు ప్రవర్‌తో డా॥ దేవ



ప్రభువుకు కృతజ్ఞతాస్తుతులు సమర్పిస్తూ డా॥ దేవ

వెంట వచ్చును” అనే వాక్యాన్ని చదివి, ప్రార్థించి శుభాకాంక్షలందించారు. మెగూమి ప్రసన్న గారు, కుమార్ గారు శుభాకాంక్షలందించారు. నవ్య, ప్రవర్ తమ తాతయ్య గారి 'మెనీ హేపీ రిటన్స్ ఆఫ్‌దిడే' అంటూ విషెస్ తెలిపారు.

ఎ. జి చర్చస్ నాయకులు రెవ. డా. జి. పీటర్ గారు ముందుగా శుభాకాంక్షలందించి ప్రార్థించారు. ఇదేదో ఒక ప్రోగ్రమ్‌లా కాకుండా చాలా కాసువల్‌గా ఫ్యామిలీ ఫంక్షన్‌లా చాలా సంతోషంగా ప్రభువు సన్నిధిలో గడిపాము. అనేక మంది ఆరార్కేగారి సేవ ద్వారా తమ జీవితాల్లో ఏ విధంగా దీవించబడ్డారో తెలియజేశారు.

సత్తెనపల్లి పరిసర ప్రాంతాలలో విశిష్టమైన సేవాపరిచర్యను జరిగిస్తోన్న పాస్టర్ వి.ఆర్కే మూర్తి గారు మాట్లాడుతూ రేడియోలో తాను క్రమంగా విన్న ఆరార్కే గారి బైబిలు పాఠాలు తనకు బైబిలు కాలేజి విధ్యలా సహకరించాయని చెప్పారు. దైవజనునితో దేవుడు మాకిచ్చిన సహవాసాన్ని బట్టి మేమెంతో ధన్యులమయ్యామని, సేవలో అనేక విషయాలు మాకు నేర్పించి, ప్రోత్సహించి నడిపిస్తోన్న ఆరార్కే గారికి ప్రత్యేక శుభాకాంక్షలందించారు.

చాలా కాలంగా స్పందన సేవలో సహకరించిన సోదరులు జి. ఆర్ ప్రకాశ్ గారు మాట్లాడుతూ, దైవసేవలో తానేమైనా ఓనామాలు నేర్చుకున్నాను అంటే అంది ఆరార్కే వద్దే అన్నారు. క్రైస్తవులలో సరైన తెలుగు మాట్లాడేవారు లేరు, అనే అపవాదును మనం ఎదుర్కోనే రోజుల్లో దేవుడు ఆరార్కే గారిని లేపారు. పాండిత పామరులకుఅర్థమయ్యేలా బైబిలంతా మూర్తిగారు రేడియోలో వివరించారు, అని చాలా చక్కగా ఆరార్కే గారిని గురించి చెప్పిన మాటలను ఆరార్కే గారు, అలాగే సభికులు చాలా మెచ్చుకున్నారు.

శుభవార్త ఛానల్ అధినేత సోదరులు నెహ్రూ ధైర్యంగారు మాట్లాడుతూ శుభవార్త ఛానల్‌లో ఆరార్కే గారి ప్రసంగాలు రావటం ఈ ఛానల్‌కే వన్నె తెచ్చిందని, ఆరార్కే గారికి దేవుడిచ్చిన దివ్యజ్ఞానం, ఆరార్కే గారి సాధారణ జీవితం తనను ఆకర్షించాయంటూ శుభాకాంక్షలు అందించారు.

ప్రముఖ సువార్తగాయకులు డా॥ ఎజ్రా శాస్త్రి గారు, ఆరార్కేగారి వద్ద అనేక విషయాలు నేర్చుకున్నానని, వారు రాసిన పాటలు పాడే భాగ్యానికై దేవునికి వందనాలు చెల్లించారు. “మధురమంజుల మంధారమాల” అనే ఆరార్కే గారి గీతాన్ని గానాలాపన చేశారు.

విశ్వవాణి స్టేట్ కోఆర్డినేటర్ సోదరులు రెవ. అగస్టీన్ మాట్లాడుతూ ఆచార్య ఆరార్కే గారికి చాలా దగ్గరగా ఉంటూ అనేక విషయాలు


ఆరార్కే దంపతులను సన్మానిస్తోన్న సంఘపెద్దలు


శుభాకాంక్షలందిస్తోన్న శ్రీ నెహ్రూ ధరియం గారు


“నాకు తెలిసిన ఆరార్కే” బ్ర. ప్రకాశ్ గారి సాక్ష్యాలు


పాస్టర్ వి.ఆర్కే మూర్తి గారి అనుభవాలు


సుప్రసిద్ధ సువార్త గాయకులు డా॥ ఎజ్రాశాస్త్రి


రెవ. డా॥ ఇమ్మానుయేలు గారి శుభాకాంక్షలు


విశ్వవాణి గాయక బృందం బ్ర॥ భాస్కర్ గీతాలాపన


ఆచార్య ఆరార్కే గారి అభినందన మాటలు


రేడియో ప్రసంగికులు రెవ. బ్రనార్డ్ గారు


అమెరికానుండి వచ్చిన సోదరులు


దేవుడు చేసిన మేళ్లను వివరిస్తూ శ్రీమతి ఆరార్కే









నేర్చుకోటానికి ప్రభువు కృప చూపారు అని చెప్పారు. ఆరార్కే గారు అలుపెరుగని సువార్త యోధుడని చెప్పారు. ఎంతో గొప్ప పేరున్న బోధకులయినా చాలా సింపుల్‌గా ఉంటారు. వారి ప్రయాణాలకు ఆటోలో అయినా, బస్ అయినా, రైలయినా ఎలాగయినా ప్రయాణిస్తారు, నాకిదికావాలి అని ఆయన ఎప్పుడూ ఎన్నడూ కోరలేదు. వారి జీవితంలో స్వార్ధానికి ఎలాంటి స్థానమివ్వలేదని సాక్ష్యమిచ్చారు.

ఆరార్కేగారికి పరిచర్య చేసే పాస్టర్ యేసుపాదాలు, పా. శ్రీధర్ ఎంతేని అభినందనీయులు. పాస్టర్ పాదాలు "గరుకు రాతిని చెక్కి" అనే పాట ఆచార్యులవారు రాసిన "భజరే మానస ప్రభుచరణం" అనే కొత్త గీతాన్ని ఆలపించారు. సోదరులు భాస్కర్ గారు, అంధుడనైనా నాకూ ఆరార్కే గారితో సేవలో తిరిగే భాగ్యం లభించిందన్నారు. ఆరార్కే గారి అనేకమైన పాటలకు స్వరరచన చేసిన సోదరుడు జేకబ్‌సన్ గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సంగీతంలో సహకరించారు.

సత్యవేద పరిచర్యలు, బెంగళూరు రెవ. డా. ఇమ్మానుయేలు గారు మాట్లాడుతూ ఆరార్కే గారి వద్ద చదువు నేర్చుకునే భాగ్యం తనకు కలిగిందని, అయ్యగారికి పరిచర్య చేయటం మూలకంగా తానెంతో దీవించబడ్డానని తెలిపారు.

ట్రాన్స్‌వరల్డ్ రేడియో తరపున మాట్లాడుతూ రేడియో ప్రసంగికులురెవ. బ్రెనార్డ్ గారు ఆరార్కే జీవితంలోనుండి అనేక విషయాలు తాము నేర్చుకున్నామని, అలాంటి భాగ్యాన్ని ప్రభువిచ్చినందుకు దేవునికి స్తోత్రాలు సమర్పించారు.

శ్రీమతి మూర్తి గారు మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు తమ జీవితాల్లోనికి రావటం మూలకంగా నిజమైన శాంతి, సంతోషాలను అనుభవించామని, యేసయ్యను రక్షకునిగా అంగీకరించినందుకు రక్తసంబంధులెందరో మాకు దూరమయ్యారు కాని క్రీస్తునందు మాకెందరో బంధువులు ఉన్నారని, మారక్త సంబంధులు రక్షణ భారం మా మీద ఉందని తెలిపారు.

చివరిగా ఆచార్య ఆరార్కే గారు మాట్లాడుతూ, ప్రభువు శక్తి ప్రసాదించినంతకాలం ఆయన సేవచేస్తూనేఉంటానని. రేడియోలో బైబిలంతా బోధించినట్టే టి. విలో కూడా బైబిలంతా వ్యాఖ్యానించాలనే ఒకేఒక్క ఆశతప్ప మరే ఆశ లేదని, క్రీస్తునందు సంపూర్ణత అనుభవించానని తెలిపారు. ఆరార్కే గారి కుటుంబ సభ్యులు కేక్ కట్ చేయించారు. ఆరార్కే గారి పరిచర్యల ద్వారా దీవించబడిన అనేకమంది ఆరార్కే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

సోదరులు అగస్టీన్ గారి వందన సమర్పణ చేయగా డా॥ దేవసహాయం దండల గారి ముగింపు ప్రార్ధనతో సభముగిసింది. ఆ తరువాత జరిగిన విందు సమయంలో మంచి సహవాసాన్ని ప్రభువు అనుగ్రహించారు.

**వందనములతో ఈ కార్యక్రమాన్ని సమర్పించిన వారు -**

**డా॥ దేవసహాయం దండల (స్పందన)**

**రెవ. అగస్టీన్ (విశ్వవాణి)**

**బ్ర. విజయకుమార్ బాబ్జీ (ట్రాన్స్ వరల్డ్ రేడియో)**

**రెవ. డా. ఇమ్మానుయేలు (సత్యవేద పరిచర్యలు)**


పుట్టినరోజు కృతజ్ఞత సభలో ఆరార్కే దంపతులు


ఆరార్కే దంపతులతో శ్రీ నెహ్రూ ధైర్యం, డా॥బిల్మోరియా, డా॥దేవ


ఆరార్కే దంపతులతో డా॥బిల్మోరియా, పా॥సురేష్


బ॥సుబ్రహ్మణ్యం,డా॥దేవ, పా॥ జయబాబు, పా॥ సత్యబాబు


బ్రదర్ జాన్ రాయ్ దంపతులు




ఆరార్కే దంపతులతో, రెవ. అగస్టీన్, తదితరులు, ఆరార్కే గారికి బహుమతి అందిస్తోన్న బ్ర. విజయకుమార్ బాబ్జీ, టిడబ్ల్యుఆర్ స్టాఫ్

# ఆరార్కే గారి ఫోటో ఫైల్‌నుండి.....

## ఆరార్కే గారి 60వ పుట్టిన రోజు కొన్ని ఫోటోలు



ఆచార్య ఆరార్కే దంపతులు



ఆరార్కేగారి కుటుంబ సభ్యులు

## 1984లో ఆరార్కే గారి గల్ఫ్ దేశాల పర్యటన







ఆరార్కే గారిని ఎంతో అభిమానించే మిషనెరీ హీబర్ట్

## ఎందరో చిన్న పిల్లలకు ఆరార్కే గారు పేర్లు పెట్టారు, వారి కోసం ప్రార్ధించి ప్రభువుకు ప్రతిష్ఠించారు







## ఆరార్కే గారు కొన్ని వందల వివాహాలు జరిపించారు



పాస్టర్ సురేష్ బాబు వివాహం చేస్తోన్న ఆచార్య ఆరార్కే



పాస్టర్ మోహన్ వివాహం జరిపించిన ఆచార్య ఆరార్కే



# ఆత్మీయ తండ్రికి అభినందనలు

డా॥ యన్. వి. భాస్కర రావు గారి తల్లియు, మా అత్తగారైన నడుకూరు అప్పలనరసమ్మ 85 సం॥ల వయస్సులో Fracture అయి KGH అనారోగ్యంతో ఉండగా ఆరార్కె నాన్నగారు హాస్పటల్‌కి వచ్చి అన్యురాలైన అత్తగార్ని చూచి యేసయ్యంటే ఎవరో తెలుసా? ఏమి చేశాడో తెలుసా అమ్మా? అని అడిగినప్పుడు ఆమె చెప్పిన విషయాలు, చిన్న పాటలో ఒక చరణం పాడినప్పుడు ఆరార్కె నాన్నగారు విని ఆశ్చర్యపడి ఇంకేమిటి యేసుని గూర్చి విషయాలన్నీ తెలుసు అంటూ ఆమెను గూర్చి ప్రార్థించారు. అంతవరకు క్రీస్తు దేవుని ఇష్టపడని అత్తగారు ఒక రోజు హాస్పటల్లోనే స్పెషల్ రూమ్‌లో ఉన్న ఆమె యేసయ్య ఫోటో ఉందా అని అడిగి రెండు చేతులెత్తి నమస్కరించారు. ఆమె చనిపోతే ఆ యేసే రక్షించాలని ప్రాణాలు విడిచారు. ఆ సంఘటన జరిగిన తరువాత నా భర్త గారు కూడా తల్లి పలికిన తుది పలుకులకు విలువనిచ్చి బాప్తీస్మము పొంది రక్షించబడ్డారు.



అప్పటినుండి అనగా 1983 సంవత్సరము నుండి ఆ విధముగా పరిచయమైన ఆరార్కె గారు విశాఖ పట్టణం ఎప్పుడు వచ్చినా మా గృహాన్ని దర్శించి అనేక ఆత్మీయ సంగతులను మాట్లాడుతూ, ప్రార్థించి, ఆత్మీయతను పంచిన నాన్నగారు ఫిబ్రవరి 29న దైవజనుడైన మోషే పలికినట్లు అధికబలములోకి (కీర్తన 90:10). ప్రవేశిస్తున్నందుకు కుటుంబమంతా ఎంతో సంతోషించి దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము.

ఆరార్కె నాన్నగార్కి మా హృదయపూర్వకంగా హ్యాపీ బర్త్‌డే విషెస్ తెలియజేస్తూ మరెన్నో జన్మ దిన వేడుకలు జరుపుకొంటూ, ఉండాలని కోరుకుంటున్నాము. నిజంగా ఆరార్కె నాన్నగారు దేవుడు మన దేశానికే కాదు ప్రపంచానికిచ్చిన వరమే. ఆయన మధురమైన మాటలు అందరికి సుపరిచితమే.



కృపగల దేవుడు రానున్న దినాలలో మంచి ఆరోగ్యాన్ని ఆయుష్షునిచ్చి బైబిలంతా రేడియోలో వివరించినట్లుగా టీ.వి లో కూడా వివరించి ఇంకా అనేక ఆత్మలు మీరి మధురమైన స్వరము ద్వారా యేసయ్య వైపు ఆకర్షించబడి ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక ఆశీర్వాదాలు పొందాలని నేను నా కుటుంబమంతా ఆకాంక్షిస్తూ.... ఆచార్య ఆరార్కె మూర్తి నాయనగారి ఆశీస్సులు కోరుతూ...

క్రీస్తు సేవలో మీ దీన కుమార్తె **శ్రీమతి యన్. లిల్లీ భాస్కర రావు.** విశాఖపట్నం




## పుస్తక పరిచయం

సహోదరి లిల్లీ భాస్కర్‌గారి రాసిన మరో అమూల్య పుస్తకం **"సంఘంలో స్త్రీలు మాట్లాడవచ్చా?"** దైవజనులు ఆచార్య ఆరార్కె గారి పరిచయ వాక్కులతో వెలువడింది. సమాజంలో సంఘంలో స్త్రీ బాధ్యత ఎలాంటిదో రచయిత వివరంగా రాసారు. ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం. నేడే యం.ఓ. చేసి ఈ పుస్తకాన్ని పొందండి.

వెల 20/- (పోస్టేజి 5/- అదనం)

వివరాలకు: **యన్. లిల్లీ భాస్కర్, 10 - 53 - 296, 23**
**నెహ్రూనగర్ కాలనీ, విశాఖపట్నం - 2, సెల్: 9290998200**

**త్వరలో విడుదలకానున్న పుస్తకము - ప్రవచనాలు నెరవేర్పు**

Happy Birthday to
Acharya RRK Murthy



**Mrs. & Bro. Abraham Dandala**

*Dear Rev. RRK*
*Birthday Greetings to you.*

*May love and Happiness with you always.. ...but he that is of a merry heart hath a continual feast.*
*Pro 15:15*



Mr. Aseervadam & Family,
**DUBAI**

## Happy Birthday to
## Acharya RRK Murthy



## Dandala Brothers



Rev.M.Bhaskara Reddy
*Founder & Director*

# PHILADELPHIA BIBLE INSTITUTE

Kavitam-534 338, W.G.Dist., A.P. Ph: (08814) 257148, 257468, 94413 90878

ప్రస్తుత సౌవార్తిక చరిత్ర గతిని అతి వేగంగా మార్చి వేసిన ప్రముఖ వ్యక్తి ఆచార్య ఆరార్కేమూర్తి గారు. వ్యక్తిత్వంలేని వ్యక్తులు అనేకమంది పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రస్తుత కాలంలో దైవజనులు ఆరార్కే గారి విశ్వాసం, భక్తి ఎంతైన ఆదర్శపాయమైన ఆసక్తి కలిగిస్తుంది. వారి ప్రసంగాలు సాక్షాత్తూ దేవుని మాటల మూటలే!



రెవ.యం.భాస్కర రెడ్డి గారు 1981 సం॥లో స్థాపించిన ఫిలదెల్ఫియ బైబిల్ ఇన్‌స్టిట్యూట్ భవనం

భారతజాతికి ఆధ్యాత్మికంగా మహోపకారాన్ని కలిగించే అపూర్వ ప్రసంగాలు చేసి భక్తాగ్రేసరుడు అచార్య ఆరార్కే గారు. ఆరార్కే గారు బహుముఖ ప్రజ్ఞాశాలి. ప్రస్తుత కాలపు సమాజం వారి ప్రసంగాలు వినటం దేవుని అపారకృప, దేవుని ప్రజల ఆధ్యాత్మిక సౌభాగ్యం. వారి ప్రసంగాల ద్వారా పంచఖండాలలోని తన ప్రజలతో దేవుడు మాట్లాతున్నాడు అనడం అతిశయోక్తి కాదు. వారి అసాధారణ ప్రసంగాలు చదువుతున్న దేవుని ప్రజల హృదయాలు ఉత్తేజంతో, ఉద్వేగంతో చైతన్యపు దీవెనలతో ప్రకంపిస్తున్నాయి. ఆంధ్ర క్రైస్తవ సంఘ చరిత్రలో అత్యధిక దైవసందేశా లందించిన ఘనత ఆరార్కే గారికే దక్కుతుందని నిస్సంకోచంగా చెప్పవచ్చు.



ఫిలదెల్ఫియ బైబిల్ ఇన్‌స్టిట్యూట్ భవనమును ప్రారంభిస్తున్న ఆచార్య ఆరార్కే గారు (వెనుక పెట్‌కర్ గారు, ఫాస్ట్ గారు) 1981 సం॥

ఆరార్కే గారిని, వారి కుటుంబాన్ని నేను చాలా సన్నిహితంగా ఎరుగుదును. అనేక సంవత్సరాలు వారితో కలిసి పని చేశాము. (1970 మరియు 1980 దశకంలో) వీరిని సైకిల్ మీద ఎక్కించుకొని గ్రామీణ సువార్త సేవకు చాలా మైళ్ళు తీసుకువెళ్ళిన ధన్యత నాకు ఉంది. వీరిని సైకిల్‌పై ముందు కూర్చోబెట్టుకొని నేను సైకిల్ తొక్కుతున్నప్పుడు – క్రీస్తు ప్రభువు దీనత్వం ఆరార్కే గారిలో చూశాను. ఆ దీనత్వపు ఆదర్శముతో నా సేవా జీవితాన్ని నిర్మించుకున్నాను. వీరు మా ఇంట్లో ఎన్నో దినాలు ఉన్నప్పుడు వీరికి పరిచర్యచేసే ధన్యత మా కుటుంబానికి దక్కింది.

**RRK is an Invitation :** ఒక వ్యక్తి ద్వారము వద్ద నిలబడి ప్రజలను లోపలికి ఆహ్వానిస్తాడు. ఆరార్కే గారైతే లక్షలాదిమంది క్రీస్తును చేరటానికి ద్వారంగా (సాధనంగా) ఉన్నారు. ఇదే క్రీస్తు కేంద్రీకృత భక్తి. మూర్తిగారు ఈ రెండు సంఘటనలు మధ్య సువార్త సేవ జరిగించారు..



ఆరార్కే మూర్తి గారి దంపతులు, మధ్యలో వారి ఏకైక కుమారులు పృధ్వీరాజ్ గారు (వెనుక వ్యాన్‌లో డా॥జాన్ బిల్మోరియా గారు)




పి.బి.ఐ.స్కూల్‌లో దైవసందేశం అందిస్తున్న ఆచార్య ఆరార్కే మూర్తి గారు (1980 సం॥)



రేడియో పరిచర్య ప్రారంభ దినాలలో ఆచార్య ఆరార్కే గారిని సన్మానిస్తున్న రెవ.భాస్కరరెడ్డి గారు (1984 సం॥)
(కుడివైపున రెవ.గాబ్రియేలు గారు, ఎడమవైపు రెవ.ఎ.యస్.మూర్తి గారు)










భారతదేశ స్వాతంత్ర్యమునకు మునుపు, స్వాతంత్ర్యమునకు తర్వాత క్రీస్తు సంఘములో ఒక ఉద్యమ స్ఫూర్తి నడిచింది. సంఘ కేంద్రీ కృతమైన **(Church Centric)** క్రైస్తవ భక్తి సహవాస భావంతో క్రైస్తవ్యం అప్పట్లో ఉంది. సంఘమునకు వెలుపల ఉన్నవారు సంఘములోనికి చేరుటకు మతమార్పిడి చేసుకోవటం అనేది చాలా సంకుచితముగా ఉన్నదని సంఘమునకు వెలుపల ఉన్న దేవుని ప్రజ భావించేవారు. వీరిని గురించి ఆరార్కే గారికి ప్రభువు గొప్ప దర్శనమిచ్చారు. సంఘమునకు వెలుపల ఉన్న ఇంకా రక్షింపబడవలసిన దేవుని ప్రజలను ఆరార్కే గారు చూచి వారికి ఆయన ఒక ఆహ్వానముగా మారి దేవుని రక్షణ పిలుపునందించారు. లక్షలాది జనాంగానికి ఆరార్కే గారు ఒక ఆహ్వానమైయ్యారు. క్రీస్తు కేంద్రీకృత **(Christ Centric)** ఉపదేశాన్ని నేర్పించారు. క్రీస్తు కేంద్రీకృత దైవరాజ్యాన్ని గూర్చి బోధించేవారు. ఈ ఆహ్వానంతో సంఘానికి వెలుపల ఉన్న ప్రజలు క్రీస్తు సహవాసంలోనికి మార్చబడ్డారు. దీనికి దర్పణంగా కొన్ని లక్షల ఉత్తరాలు ఆరార్కేగారికి వస్తూవుండేవి. ప్రజలు సమస్యలు గురించి చింతించే కంటే, సమస్యలను చూచే క్రీస్తు ప్రభువును పరిష్కరించమని వేడుకోవాలని నిత్యం ఉపదేశిస్తూండే వారు. ఈ విధంగా మత మార్పిడి అనే అపరిష్కృత సమస్యకు పరిష్కారం సూచించారు.

ఆరార్కే గారు  అందరికి ధారాళంగా దైవవర్తమానాలును అందిస్తూ, తన సందేశాలలో ఎవ్వరిని వెక్కిరించకుండా సునిశిత హాస్యంతో అందరినీ నవ్వించేవారు.

ఆరార్కే గారి సేవా పరిచర్యలో ఎక్కడా ద్వేషం ఉండదు. ప్రేమ – మేలు స్వీకరిస్తున్న అనుభవం ఎదుటవారికి కలుగుతుంది. ఆరార్కే గారు అందరికి మిత్రుడే! సాతానొక్కడే ఆయనకు ప్రధాన శత్రువు. సైతానుతో పరిశుద్ధాత్మ శక్తి ద్వారా నిరంతరము యుద్ధం చేస్తూనే ఉన్నారు.

ప్రస్తుత దినాల్లో లక్షల కోట్ల రూపాయిలు ఖర్చు చేస్తూ సేవ చేసేవారున్నారు. సహజంగా డబ్బు లేకుండా సేవ జరిగించటం కష్టమే. కానీ ఆరార్కే గారు కాణి పెట్టుబడి తీసుకోకుండా కోట్లాది రూపాయిలు వెచ్చించి జరిగించలేనటు వంటి పరిచర్యను చేసిన ధీశాలి. సేవలో ధనం ప్రాధాన్యతకంటే దర్శనానికి విధేయత, దీనత్వానికే అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు.

ఈ అద్వితీయ పరిచర్య క్రీస్తు రెండవ రాకడ వరకు కొనసాగాలని మనసారా ప్రార్థిస్తూ...

**రెవ. యం. భాస్కరరెడ్డి**

ఈ మాసపు ప్రసంగం



# యేసు ప్రేమ



ఆచార్య ఆరార్కే మూర్తి

యేసుక్రీస్తు మహాశ్రమలను వర్ణించాలంటే మానవ భాష మూగబోతుంది. 22 దావీదు కీర్తన యేసు శ్రమలకు అద్దం పట్టినట్లు కనిపిస్తుంది. యేసు పరలోకాన్ని విడిచి దిగి వచ్చింది సిలువ మరణం కోసమే! యేసు సిలువ మరణం తప్పనిసరి. అగత్యం, యేసు అవతారం చాలదు. ఆయన సేవ చాలదు. మానవ రక్షణకు యేసు సిలువ మీద చనిపోయి తీరాలి. ఆయన శాపగ్రాహి కావాలి. యేసు జీవితం – బెత్లేహేంలో మొదలై సిలువ మీద సమాప్తమైంది. కాని మానవ జీవితం సిలువ మీద ఆరంభమై అక్కడనుండి బెత్లేహేమునకు వెడుతుంది.

**ప్రత్యామ్నయం :-**

యేసు మరణం మనకు పాపవిమోచన క్రయం. మత్తయి 20:28 మరపురాని మహా సత్యం. యేసు సిలువ మరి రెండు సిలువల మధ్యలో వుంది. ఆయన మహా శ్రమ బాధితుడు. యేసు అనేకులకు ప్రతిగా చనిపోయాడు. కాని అనేకులతో చనిపోలేదు. మత్తయి 26:28 యేసు రక్తం పాపక్షమాపణ నిమిత్తం చిందించబడిన నిబంధన రక్తం.

**ప్రాయశ్చిత్త మర్మం :-**

నా శరీరమే మీ ఆహారం నా రక్తమే మీ పానీయం అన్నాడు యేసు. యేసు మరణమే మానవుడి ఆధ్యాత్మిక క్షుత్తు తీర్చగలదు. యేసు మరణమే దేవుని సంకల్పాన్ని నెరవేర్చి, దేవునికి తృప్తి కలిగించగలదు. యేసే పస్కా గొర్రెపిల్ల. విశ్వాసం ద్వారా యేసు ఆధ్యాత్మిక ఆహారమై విశ్వాసిలో భాగమై పోవాలి. ప్రతి ఆశీర్వాదము యేసు రక్తము వలననే మనకు లభిస్తుంది. యేసు రక్తం వల్ల శాంతి, క్షమాపణ, దైవసాన్నిధ్యం, పరిశుద్ధత, విజయం, శుద్ధి అన్నీ కలుగుతాయి. యేసు రక్త శక్తితో నరకం తప్పుతుంది. పరలోకం అబ్బుతుంది.

**పరిపూర్ణత :-**

లూకా 13:32లో యేసు మరణంలో పూర్ణ సిద్ధి వుందని చెప్పబడింది. పరిపూర్ణ సిద్ధి కొరకు నేను యిబ్బంది పడుతున్నాను అన్నాడు. సమాప్తమైనదని చెప్పి సిలువ మీద విజయ కేకశాడు. సిలువ మీద మూడు గంటలు అంధకారం పటాపంచలైంది. పరలోకపు వెలుగు ప్రకాశించింది. తెరనడిమికి

చినిగింది. భూకంపం వచ్చి యేసు చేసిన స్థిరమైన పనిని రుజువు చేసింది. బండలు బ్రద్దలై సిలువ శక్తిని నిరూపించాయి. సమాధులు తెరచుకొని యేసు మృత్యుంజయుడని చాటాయి. భక్తులు సమాధులలో నుంచి లేచి, నిద్రించిన వారు, బతికి వున్నవారు కలిసి సహవాసం చేసే శుభదినాన్ని ప్రవచించారు.

సాక్ష్యమిచ్చిన శతాధిపతి సిలువ సాక్షులకు ప్రతినిధిగా నిలిచాడు. ధర్మశాస్త్రం నెరవేరింది. న్యాయం చేకూరింది. దేవునికి మహిమ కలిగింది. లేఖనం నెరవేరింది.

**క్రీస్తును నమ్ము :-**

సోదరా! సోదరీ! యేసు రక్తం ప్రశక్తి నిన్ను ఆయన వైపుకు ఆకర్షిస్తోందని నీకు తెలుసు. నీ సంఘాన్ని, నీ క్రైస్తవాచారాలను, నీ స్వనీతిని, బాప్తీస్మాన్ని మరి దేన్ని నమ్మినా నీకు రక్షణరాదు. యేసు తన ప్రజలను పాపం నుండి రక్షించిన తదుపరి వారి జీవితాల్లో తన ఆత్మ ద్వారా తన స్వరూపాన్ని ఏర్పరుస్తూ వుంటాడు. పాప క్షమాపణ అనుభవం విశ్వాసిని పరిశుద్ధ జీవితంలోకి ప్రవేశపెడుతుంది. పాపం విషయంలో చనిపోయి, నీతి విషయంలో సజీవులై విశ్వాసులు బ్రతకాలి.

**సిలువ దృశ్యం :-**

సిలువ మీద కేంద్రీకరించబడిన లోక పాపం, భ్రష్టత్వం ఒక్కసారి చూడు. ఆ సిలువపై నీకు ప్రత్యామ్నయంగా ప్రభువు వేలాడుతున్నాడు. సిలువ నైచ్యానికి, శౌర్యానికి, అవమానానికి, అప్రతిష్ఠకి, సంకేతం. నరకం కనిపెట్టిన సంకేతం. పాతాళం ఉత్పత్తి చేసిన సాధనం. సిలువ వేసే ప్రక్రియ ఎంత ఘోరమో పరిశీలించి చూడు! సిలువ నేలపై వుంది. దానిమీద యేసును పడుకోబెట్టారు. ఆయన వెల్లికిలా పడుకున్నాడు. చేతులు చాపాడు. కుడి, ఎడమ అరచేతుల్లో గుండా మేకులు దిగగొట్టారు. అలాగే ఆయన పాదాల గుండా మేకులు కొట్టారు. అయిదారుగురు సిపాయిలు సిలువను నిలువబెట్టారు. సిలువ నెత్తి కింది గుంటలోకి కుదించి నిలిపారు. సిలువ గాయాలు రేగి కీళ్ళ స్థానం తప్పాయి.

**సిలువ మర్మం :-**

సిలువంటే ఏమిటనుకున్నారు? అదొక రక్తనిధి. ఇమ్మానుయేలు రక్త నాళాలతో నుంచి ప్రవహించిన రక్తం, పాపులు ఆ పుణ్య రక్తంలో సుస్నాతులై, శుచిర్భూతులై దేవుని బిడ్డలవుతారు. చనిపోయే భక్తులకు దేవుడే పడక ఏర్పాటు చేస్తాడంటారు. కానీ తన కుమారునికి దేవుడు ఏర్పాటు చేసిన పడక సిలువ.

ఆయన ప్రాణం మన విమోచన క్రయధనం. ఈ గొప్ప వెలకు మనం అర్హులం కాము. నీ శరీరాన్ని, నీ రక్తాన్ని నా కోసమై వెచ్చించావు. ప్రభూ! ఈ శుభ ప్రభాత వేళలో నన్ను సందర్శించు. నీ వాక్యంతో సందర్శించు. నీ ఆహారంతో నన్ను పోషించు నీ శక్తిని, ప్రేమను నాకు ప్రసాదించు! దైవాశీస్సులు!!!


**Form IV (See rule 8)**

| | | | |
|---|---|---|---|
| 1. | Place of Publication | : | Vijayawada |
| 2. | Periodicity of its Publication | : | Monthly |
| 3. | Printer's Name | : | D. Devasahayam |
| | Whether Citizen of India | : | Yes |
| | *(If foreigner, state the country of origin Address)* | : | Not applicable |
| 4. | Publisher's Name | : | D.Devasahayam |
| | Whether citizen of Indaia | : | Yes |
| 5. | Editor's Name | : | D.Devasahayam |
| | Whether citizen of Indaia | : | Yes |
| | Address | : | Address as in col:6 |
| 6. | Name and address of the Owner | : | 30-3-13, Durgagraharam, Vijayawada 520 002, |

***I, D,Devasahayam hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.***

March 1, 2008 Sd/- **D.Devasahayam**,



డా॥ దేవసహాయం దండల



# చరిత్ర సత్యాలు

ఒంటరితనంలో, భయంకర బాధామధ్యంలో యేసుప్రభువు పలికిన మాటలివి. మొదటి మూడు మాటలు జాగ్రత్తగా పరిశీలించండి. 1) లూకా 23:34 'తండ్రీ, వీళ్ళేం చేస్తున్నారో వీళ్ళెరుగరు గనుక వీరిని క్షమించు. 2) లూకా 23:43 నేడు నీవు నాతో పరదైసులో వుందువు. 3) యోహాను 19:26,27 అమ్మా, యిదుగో నీ కుమారుడు, యిదుగో నీ తల్లి.

ఈ మూడు మాటలలో యేసయ్యకు పాపులైన మానవుల యెడలవున్న జాలీ, కరుణ ఎంత గొప్పవో కనబడుతోంది. తన యందు నమ్మకున్న వారియెడల యేసుకున్న శక్తికూడా చూడవచ్చు. తాను ప్రేమించిన వాళ్ళను ఎలా పోషిస్తాడో గూడా యిందులో మనకు వ్యక్తమవుతోంది. మిగతా నాలుగు మాటలు ధ్యానించండి.

1) ఏలీ, ఏలీ, లామా సబక్తాని మార్కు 15:34.

2) నాకు దాహం అవుతోంది. యోహాను 19:28.

3) సమాప్తం యోహాను 19:30.

4) తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించు కుంటున్నాను. లూకా23:46.

ఈ నాలుగు సూక్తుల్లో యేసు ప్రభువు సార్వత్రిక సేవా దర్శనం నెరవేర్పు కానవస్తుంది. సేవా రంగంలో సిలువ మార్గాన యేసు సాధించిన విజయం యిందులో ధ్వనిస్తోంది. ఈ ఏడు మాటల్ను దాటి, ఏ మానవుడూ ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యలేడు.

ఈ మాటల్లో ముఖ్యంగా రెండు యేసు శ్రమను వ్యక్తం చేస్తాయి. దేవా, నా దేవా నన్నెందుకు చేయి విడిచావు? నాకు దాహమేస్తోంది ఇందులో మొదటిది ఆధ్యాత్మిక ఆవేదన, రెండోది శారీరక శ్రమ.

పాపం అంటే దేవుడికి మనిషి చేసే తిరుగుబాటు. పాపం పండినప్పుడు దేవుడు దాన్ని విడిచిపెట్టడమే జరుగుతుంది. పాపం చేసి మనిషి, దేవుడిని, సింహాసనం మీద నించి దించేసి, తానే ఆ స్థానంలో కూర్చున్నాడు. పాపం చేశాక, మనిషి తనకు తానై దేవుడికి దూరమయ్యాడు. గాని దేవుడు మనిషికి దూరం కాలేదు. అందుకే సరైన సమయంలో లోక పాపాన్ని మోసికొని పోయే దేవుని గొర్రెపిల్లగా అవతరించాడు.

**దేవుని హస్తం :-**

దేవుడు చేయి విడవటం కన్న గొప్ప శోకం మరేముంది? ఈ ముప్పై మూడున్నర సంవత్సరాలూ ఆయన ఏ వెలుగులో నడిచాడో ఆ దేవుడు యిప్పుడు చేయి విడిచాడు. ఆ తరువాత ప్రభువు సమాప్తం అన్నాడు. యేసు చేయటానికి ఉద్యమించింది సమాప్తమైంది. ఆయన చేయటానికి వొచ్చింది తండ్రి చిత్తం ఆయన పని పూర్తి చేశాడు. ఈ మాటలలో శుభవార్త, నిరీక్షణ, శక్తి వున్నాయి.

**మూడు విలాసాలు :-**

యేసు సిలువ వెయ్యటంలో ధర్మశాస్త్రాన్ని మనిషి చేసిన తిరుగుబాటు కనిపిస్తోంది. దేవుని ప్రభుత్వానికి

మనిషి చేసిన తిరుగుబాటు యిది. యేసు సిలువమీద మూడు విలాసాలు రాశారు. మూడు భాషల్లో పిలాతు వీటిని రాసిపెట్టించాడు. "హెబ్రూ, గ్రీకు, లాటిన్." హెబ్రూ జాతీయ భాష, లాటిన్ అధికార భాష, గ్రీకు వ్యవహార భాష. హెబ్రూ మతం భాష, లాటిన్ ప్రభుత్వ భాష, గ్రీకు సంస్కృతీపరమైన భాష. ఈ మూడు సంస్కృతులూ కలిసి యేసును సిలువవేశాయి. హెబ్రీయుల మతం సిలువవేయటానికి ప్రేరణకు సరఫరా చేసింది. రోమక ప్రభుత్వం ఈ సిలువ కార్యక్రమాన్ని నిర్వహించింది. గ్రీకు సంస్కృతి ఈ యేసును గర్హించింది.

మనిషిని ఏలిన పాపం సిలువలో నిర్వీర్యమై పోయింది. సిలువలోంచి కృపానదులు అవిచ్ఛిన్నంగా పారాయి. సిలువలో పాపం రాజును తిరస్కరించింది. గాని కృప రాజుకు పట్టాభిషేకం చేసింది.

**విభిన్న వ్యక్తులు:-**

మొదట – నలుగురు స్త్రీలు సిలువ దగ్గర వున్నట్లు పేర్కొనబడ్డారు. తరువాత – సిలువ దగ్గర సిపాయిలు కొందరున్నారు. యేసుకు యిరువైపుల ఇద్దరు దొంగలు సిలువ వేయబడ్డారు. శతాధిపతి ఒకడు. ప్రధాన యాజకులు, శాస్త్రులు, పెద్దలు, అధికారులు కూడా వున్నారు. శిష్యులు కూడా వున్నారు. మనుష్య కుమారుడు సిలువ వేయబడినప్పుడు అన్ని విధాల వర్గాల ప్రతి నిధులు అక్కడ హాజరైవున్నారు. ఇది ప్రవచనాలకు గొప్ప నెరవేర్పు.

స్త్రీలు దుఃఖంతో వున్నారు, లోక ప్రభుత్వానికి ప్రతినిధులు వున్నారు. మత ప్రతినిధులు వున్నారు. కాపరి లేకుండా చెదరిపోయిన గొర్రెల్లాంటి జన సమూహం అక్కడ గుమిగూడి వున్నారు. యేసును బంధుత్వ రీత్యా ఎరిగినవారున్నారు. శిష్యులందరూ కూడా వున్నట్లు చెప్పబడింది.

**కావలివారు :-**

యేసును సిలువ వేసినవారు సమాధి దగ్గర కావలివారిని నియమించారు. వారి ఉద్దేశమేమంటే ఆయన చెప్పినట్లు తిరిగి లేస్తాడేమో? కాని లోకంలో పుట్టి మరణించిన మహానుభావులు, గొప్ప వారెందరో వున్నారు. ఎవరి సమాధి వద్ద కావలివారిని నియమించలేదు. అయితే యేసు – రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు వారికి తెలియకుండగనే సమాధివద్ద కావలిగా వున్నారు.

సమాధిలోకి చూచిన వారి నడుములు వంగి పోయాయి. ఈ రోజు సజీవుడైన యేసయ్యను మృతులలో వెదికే వారి నడుములు వంగిపోయిన స్థితిలో వున్నారు. కొలస్సి 3:1-2. మీరు క్రీస్తుతో కూడా లేపబడిన వారయితే పైనున్న వాటినే వెదకుడి. కనుక మనస్సు అనే నడుము. సత్యమనే దట్టితో కుట్టుకున్నట్లయితే క్రీస్తుతో లేపబడి పైనున్నవాటినే చూడగలము. అప్పుడు సంతోషం, సమాధానం కలిగివుంటాము. ఈ చరిత్ర సత్యాలు ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక జీవితంలో అనుభవైక వేద్యం కావాలి! దేవునికి స్తోత్రం!!!


**HAPPY BIRTHDAY**
**TO**
**ACHRYA R.R.K**

A DAY FILLED WITH
*laughter* OF FRIENDS
AND *happy* SONGS TO SING
A DAY OF *gifts* AND PRESENTS
AND OF *dreams* TO COME TRUE
A DAY THAT BRINGS YOUR WAY
EVERY *laughter* YOU DESERVE
AND MORE
*Havethehappiest*
*BIRTHDAY*
**N. ISAAC &**
**FAMILY,PRODDUTUR**

బాల స్పందన

# మంచి నిర్ణయం



రాజు, రవి ఒకే హాస్టలులో ఒకే రూమ్‌లో వుండేవారు. రాజు రవికంటే సీనియర్ కాబట్టి రవికి చదువు, లోక జ్ఞానం విషయంలో సలహాలు యిస్తుండే వాడు. కాని రవికి, రాజు చెప్పే విషయాలు నచ్చేవి కావు. తనను కంట్రోల్ చేస్తున్నట్లు, తన ఫ్రీడమ్‌ని రాజు కాజేస్తున్నట్లు తలంచే వాడు. రాజు తన సమయాన్ని చక్కగా ప్లాన్ చేసుకుని దేనికివ్వవలసిన సమయాన్ని దానికిచ్చేవాడు. అలా తనుండలేక పోతున్నందుకు మనసులో అసూయపడే వాడు రవి.

ఒక రోజు వారి స్నేహితులుంతా కలిసి బీచ్ దగ్గరకు వెళ్ళారు. అప్పటికే రాజుపై రవి తన స్నేహితులకు తెలిసిన వారికి చాలా చెడుగా ప్రచారం చేశాడు. దాంతో సమయం దొరికితే చాలు రాజును అవమానిస్తుండేవారు.

రవి స్నేహితులు అలా హర్ట్ అయినప్పుడల్లా ఇసుకపై తన బాధ రాసుకునేవాడు రాజు. అలా ఒక్కడే కూర్చుని రాసుకోవడం గమనించాడు రవి. ఈ లోగా పెద్ద కెరటం వచ్చి రాజు కొట్టుకుపోసాగాడు. రవికి ఈత బాగా రావడంతో రాజును రక్షించాడు. అప్పుడు రాజు అక్కడ దగ్గరలో వున్న పెద్ద బండమీద రవి చేసిన ఉపకారాన్ని అందరూ కనపడేటట్టు రాశాడు.

అప్పుడు రవి, రాజుతో "రాజూ! నీవు ఇసుకమీద బండమీద ఏంటి అలా రాస్తున్నావు అడిగాడు. దానికి రాజు.... ఇతరులు నన్ను ఎప్పుడు బాధపెట్టినా మర్చిపోతాను. ఎలా అంటే ఇసుకపై రాతలాగా ....... కాని నాకు చేసిన ఉపకారం నీవు చేసావే, అది బండపై ఎంతకాలం వున్నా చెరిగిపోకుండా ఎలా వుంటుందో – అలాగే నేను జ్ఞాపకం పెట్టుకుంటాను అన్నాడు. ఆ మాటలు విన్న విద్యార్థులంతా రాజు చెప్పే మాటలు విని నిజంగా రాజు చాలా మంచివాడు. అనవసరంగా తన మీద నిందలు వేసి అవమానించాము. రాజూ! మమ్మల్ని క్షమించు! నీలా మేము కూడా దేవునియందు భయభక్తులు కలిగి చక్కగా చదువుకునేలా మా కోసం ప్రార్థించు అంటూ మొకరించారు.

చూచారా! బాలలూ! కాబట్టి మనం కూడా మన వెనుకవున్న బాధల్ని మరచి ముందుకు మంచి నిర్ణయాలు చేసుకొని వెళ్ళాలి. యేసయ్య మన పాపలన్నీ కడిగివేసి నిత్యం నిలిచి వుండే జీవ గ్రంథంలో మన పేర్లు రాశాడు కాబట్టి. మన మెప్పుడూ ముందుకు సాగుతూ దేవునికి మహిమను తీసుకువద్దాం! దేవుడు మిమ్మును దీవించునుగాక!

## ఆచార్య ఆరార్కే గార్కి జన్మదిన శుభాకాంక్షలు

**నేను ఇంటర్ మీడియట్ చదివే రోజుల్లో E.U ద్వారా రక్షణ పొంది, అదే సమయంలో ఆరార్కేగారు రేడియోలో చెప్పే వాక్యాన్ని బట్టి నేను శ్రద్ధగా విని, మా కుటుంబమంతా ఆధ్యాత్మికంగా బలం పొందాము. రేడియో సందేశాలు, పాటలు ఎంతో శ్రద్ధగా వినే వాళ్ళం! ఎంతో ఆశీర్వదించబడినాము. విశ్వవాణి పాటలు మమ్మల్నెంతో ఆత్మీయానందంతో ముంచెత్తేవి. యిప్పటికి పాటలు, మాటలుమరువలేము. మానాన్నగారు కె. జాన్ పీటర్, అమలాపురంలో 80 సం॥ నిండినా రెగ్యులర్‌గా మూర్తిగారి వర్తమానాలు రేడియోలో మరియు టీ.వి.లో యిప్పటికీ వింటుంటారు. ఆరార్కేగార్ని దేవుడు మరింకా ఎక్కువ ఆయుష్షు, ఆరోగ్యమిచ్చి దీవించాలని కోరుతూ,**

వందనములతో దీన సహోదరి సుజాత సమర్పణ్

"The house that is to be built for the Lord must be exceedingly magnificent of fame and of glory throughout all Countries" - 1 Chronicles 22:5

TELUGU CHRISTIAN CONGREGATION - KUWAIT

Post Box - 80, Safat, 13001, Safat Kuwait, Tel/Fax : (965) 5668216, www. tcckuwait.com

*Dear Brother Deva*

*It gives me a immense pleasure to note that Rev. Dr. R.R.K. Murthy is celebrating his 80th birthday on 29th Feb 2008. Let us join our hearts together to give thanks unto the Lord the gift that he has given to the Christian World especially to Telugus. He is one of the chosen vessels of the Lord indeed to break the word of God, to all levels of people through Radio, T.V., Big and small conventions. He is a gifted teacher with an excellent Telugu Language which is the Italian of the East. AS Peter said "I most certainly understand now that God is not one to show partiality but in every nation the man who fears him and does what is right is welcome to him." Act 10:14-15. Yes, the Lord God has chosen him in Christ even before the foundation of the world from an orthodox Hindu Brahmin family and at the appropriate time called him out of darkness into his marvellous light to proclaim the good news. As Paul surrender, to that heavenly call Rev. Dr. R.R.K. obeyed and came out and was willing to pay the price what ever it may be. For the step he took by faith God honoured and made him a blessing to our generation. The Bible says Ps.90:10 "As for the days of our life they contain seventy years or if due in strength Eight years." Now ayyagaru crossed over due strength. Thanks be to God for all his goodness. It is my prayer that the Lord may impute his power of resurrection and use him many Years to come. Ps. 2:12-14 "The righteous man will flourish like the Palm tree he will grow like a cedar in Lebanon planted in the house of the Lord they will flourish in the courts of our God. They will still yield fruit in old age they shall be full of sap and green."*

On behalf of
Telugu Christian Congregation, Kuwait
Global Telugu Christian Ministries and
On my behalf



**I wish you**
**Rev. Dr. R.R.K. Murty**
**A many happy**
**Returns of the day**
**May God Bless you**

**Apo. Dr. Livingston Gadde**
Founder of Telugu Christian Congregation, Kuwait.
And The President, Global Telugu Christian Ministries.

***Best Complements from***

# MANNA FULL GOSPEL MINISTRIES

H.O.: Amalapuram. Ph: 08856-230150-157

Plot No. 31, Central Excise Colony, Vijayawada-520 008, A.P., India

***Bishop : Dr.Ernest P.Komanapalli***
*Founder & Chairman*
***Bishop :P.Spurgeon Raju***
*President*
***Rev.Carl David Kommanapalli***
*Secretary & Treasurer*

***Dear Acharya R.R.K. Murthy garu,***

*May the grace of Our Lord Jesus Christ be with you on this special day. You are a special person chosen by God to proclaim the Good News of Jesus Christ. According to the promise of the Lord in Isaiah.46:3-4: "Listen to me .. You whom I have held since you were conceived, and have carried since your birth. Even to your old age and grey hairs I am He who will I will sustain you I have amde you and I will carry you I will sustain you and I will rescue you." What a wonderful promise! and it is even more precious and a joy for us to see how the lord has fulfilled this promise in your life to this very day. He was faithful when he called you into his service. It was his grace that brought you sofar. You have been faithful in your calling. On behalf of my family, and manna ministries family, our hearty greetings on the occasion of your 80$^{th}$ birthday. It has been a blessing to know you for many years and your ministry was a great blessing to many. We are blessed by your Radio ministry and TV ministry and by your writings certainly we see the hand of the lord upon you to bless multitude of people.*

*We provise god together with thousands of people in many parts of the earth for allwhat our wounderful lord Jesus christ has done through you.*



*We love you, we enjoy your songs we appreciate your messages and books. All this is God given wisdom. Sometimes, we enjoy your company and humor. We congratuate you from the depth of our hearts and pray that God will keep you well and use you more lin his service.*

*With love and Kind regards,*

**Rev. Dr. P. Spurgeon Raju,**

*Birthday Wishes from -*

# INDIAN PENTECOSTAL CHURCH OF GOD

**Registered in 1935 at Eluru A.P. under Society Act. XXI of 1860 Reg. No. 9 (1935-36)**

Phone: 91-866-245-1313, Fax : 91-866-245-3049

**Pastor P. Noel Samuel**

Email:noel@ipcinap.com

**OFFICE : 'ZION' GUNADALA : : VIJAYAWADA - 520 004. INDIA**

***Dear Brother Devasahayam,***

*Greetings in the precious name of our Lord and Savior Jesus Christ.*

*I rejoice to know that Acharya RRK Murthy garu is entering into his 80th year on 29th February 2008. To commemorate this special occasion I am pleased to know that you are publishing a souvenir.*

*Let me share with you my wonderful experience with Acharya RRK Murthy garu. I had a blessed opportunity to minister with him at Angaluru a village near Gudivada in 1991 or 1993. Pastor Prasangi invited me for a meeting in Angaluru.*

*I thought that the meeting would start at 7 PM so I came at 6 PM to Angaluru on that hot summer evening. When I arrived I asked Pastor Prasangi at what time the meeting was going to start. Pastor Prasangi in a relaxed way said in villages meetings start very late and that they were going to start the meeting at 1 1 PM. I was just beginning my ministry and am not used to minister that late into the night. Moreover I was planning to drive back to Vijayawada after the meeting.*

*It was my first visit to Angaluru and I did not know any one there. Pastor Prasangi introduced me to Acharya RRK Murthy garu and I had a blessed opportunity to meet Acharya RRK Murthy garu and we sat together and talked about many things for over five hours under the moon and star lit village in Angaluru.*

*My first impression of him was that he was a very pious man. His voice was very soft and his speech slow. He weighed every word and only after thinking well he spoke in very kind words. I cherished every word he said. He was encouraging me in the ministry and commended my dedication to return to Andhra after over 10 years of residency in the US.*



*Let me take this opportunity to express my heartfelt greetings to him on this blessed occasion as he to celebrates his 80th birthday. May the Lord bless Acharya RRK Murthy garu with good health and continue to guide him to be a channel of blessing to many more in the coming years.*

*May the Lord continue to guide you Dr. Devasahayam as you work with Acharya RRK Murthy garu and publish Spandana magazine and the other charitable ministries that you are involved in.*

Sincerely

**Pastor P. Noel Samuel**

## Birthday Wishes from -

**Mr.Mangaiah Kancharla**

Dy.Cheif engineer (Retd)

*"JOSEPH VILLA" 39-06-77, Muralinagar,*

*VISAKHAPATNAM-530 007.*



### *REMEMBRANCE:*

*On the happy occasion of 80th Birth Day celebrations of the servant of God Rev. R.R.K. Murthy on 29-2-2008,1 feel it great pleasure to acknowledge the change of 50 years of my worldly life to spiritual life through the Word of God and prayers by Rev. R.R.K.Murthy.*

*Infact I was baptized by him on 2-8-1987 at Vijayawada, after accepting Lord Jesus Christ as my Lord and savior with repentance for my past life.*

*Myself and my wife Smt.K.Satyavedamma are blessed with two sons and two daughters.We had many occasions to hear the Word of God by Rev. R.R.K. Murthy and he prayed many times for the spiritual growth of our family. He performed the marriages of our two daughters in 1987 and 1993 and blessed the couple with the Word of God.*

*He also gave an inspired message of God in the midest of many Hindu Officers during the celebration of Christmas, Eve in December 1992 Organised by the Christian Association of Visakhapatnam Port Trust. All enjoyed and inspired his spiritual message.*

*From 1987 onwards our family is being blessed abundantly by our Lord Jesus Christ through the prayer of Rev. R.R.K. Murthy and our faith in Christ. All our children are well educated, married and settled in their life with children. They are growing spiritually by the grace of God and through their faith on the Lord Jesus Christ with the power of the Holy Sprit.*

*"All the glory to the God Himself*

*I wish many more years of life to Rev. R.R.K. Murthy to serve the God and lead many more people to the Lord Jesus Christ to attain His salvation.*

*"FOR BY ME YOUR DAYS WILL BE MULTIFIED, AND YEARS OF LIFE WILL BE ADDED TO YOU" (Proverbs 9:11)*

*With Love and Best wishes.*

*Yours in Christ,*

**MAGAIAH KANCHARLA**



## మూర్తయ్య గారికి జన్మదిన శుభాకాంక్షలతో...

దైవజనులు ఆచార్య ఆరార్కే గారి పరిచర్య ద్వారా ఎంతగానో ఆశీర్వదించబడిన కుటుంబాలలో మేమూ ఒకరము. ఆరార్కే పరిచర్య అనిన మొదటినుండీ నాకు మక్కువ ఎక్కువ. అనేక పర్యాయములు నేను రాసిన వ్యాసాలు కూడా స్పందన ప్రతికలో ప్రచురించారు.

ఓ సారి దైవజనులు ఆరార్కే గారు, దేవసహాయం గారు, చీమకుర్తిలో మా గృహాన్ని దర్శించారు. మరోసారి చీరాలలో సభలు జరిగినప్పుడు మా కుమార్తె ఇంటికి వచ్చారు. ఆ సందర్భముగా తీయించుకున్న ఫొటోను ఇక్కడ పొందుపర్చుచున్నాను.

శ్రీమతి పి.వి. దేవకరుణమ్మ,
చీమకుర్తి




## జన్మదిన శుభాకాంక్షలతో....

**పితృ సమానులైన ఆరార్కే గారికి,**

రేడియో సందేశాల ద్వారా దేవునితోడు అనుభవించాను. మీ వాక్య ప్రకటన ద్వారా దేవుడే నా జీవితానికి తోడుగా వుంటాడని, ఒంటరినైన నన్ను విడువడని నేర్చుకుని దీవించబడ్డాను. మీరు యింకా బలంగా దేవుని సేవలో వాడబడాలని హృదయపూర్వకంగా కోరుతూ, మీ సేవ మా లాంటి వారికి దీవెన కరంగా వుండాలని ఆశిస్తూ... జన్మదిన శుభాకాంక్షలతో...

వి.డి.మంజులారాణి,



## జన్మదిన శుభాకాంక్షలతో....

**ఈ తరంలో దేవుని చేత గొప్పగా వాడబడిన వారిలో ఆరార్కే గారు ఒకరు.**

క్రైస్తవేతర కుటుంబము నుండి వచ్చిన మీ జీవితం క్రైస్తవులకే ఆదర్శం. ఓ మేధావిగా ప్రముఖ రచయితగా, వక్తగా, దేవుడు వీరికిచ్చిన ప్రతి తలాంతు దేవునికే సంపూర్ణంగా వాడిన మహామనిషి. యం.బి. బైబిలు పాఠశాలలో బైబిలు బోధించి, ఎంతో మంది దైవసేవకులను తయారుచేసి, దేశ విదేశాలలో వర్తమానాలు అందించిన మీరు దేవుని కోసం జ్యోతిగా ప్రకాశించారు. యిలాంటి జన్మదినాలు మరెన్నే మీరు చూడాలని ఆశిస్తూ...

డి. దేవిడ్ ఈశ్వర్‌లాల్, మహబూబ్‌నగర్



## క్రీస్తునందు ప్రియులు, సోదరులు ఆరార్కే గార్కి జన్మదిన శుభాకాంక్షలు

యేసయ్య తన కృపా మహదైశ్వర్యమును బట్టి మిమ్మును గత 80 సం॥రాలు తన బలమైన హస్తాలలో భద్రపర్చి, అర్ధ శతాబ్దికాలం తనచేతిలోని పాత్రగా మిమ్మును పలురీతులుగా ప్రయోజన పర్చుకుంటూ మీరు మరో ఎడాదిలో 81వ యేట అడుగిడ కృపజూపిన, ఆ కరుణామయుని స్తుతిస్తూ, జ్ఞానముగల వాడు తన బ్రతుకు దినాలను లెక్కబెట్టుకుంటూ దేవుని స్తుతిస్తాడని చెప్పబడినట్లుగా, ఈ శుభ సమయాన్ని బట్టి స్తుతిస్తూ, శ్రీమతి మూర్తమ్మ గార్కి, బిడ్డలకు వందనములు తెలియజేస్తూ.....

వందనములతో
మీ తోటి సహోదరుడు,
**పి. గాబ్రియేలు,**
వ్యవస్థాపక అధ్యక్షులు
గుడ్ న్యూస్ ఫెయిత్ మినిస్ట్రీస్,
పాలకొల్లు. ప॥గో॥ జిలా






### అనేక దైవజనులకు ఆత్మీయ తండ్రి

అబ్రహాము విశ్వాసులకు తండ్రి, మనందరి ఆరార్కేనాయనగారు అనేక దైవజనులకు ఆత్మీయ తండ్రి. వృద్ధాప్యంలో కూడా అలుపెరుగక అనేక గ్రామాలలో, పట్టణాలలో, దేశ విదేశాల్లో రేడియో, టివీ ద్వారా, స్పందన పత్రిక ద్వారా ఆధ్యాత్మిక సందేశాలు అందిస్తున్న మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నాము. 13-12-97లో నా వివాహం ఆరార్కేగారు జరిగించారు. మూర్తిగారు మమ్ములను సేవకు అభిషేకించారు. వందనములతో,

వారి ఆశీస్సులు కోరుతూ, దైవసేవలో
**నేలటూరి దేవదానం,** పాత గండ్లూరు, సత్తెనపల్లి (మండలం) గుంటూరు (జిల్లా)

### మా ప్రియ ఆరార్కే గారికి 81 వ జన్మదిన శుభాకాంక్షలు.

రేడియో సందేశాల ద్వారా పరోక్షంగా, శుభవార్త ఛానల్లో జీవవాక్యం కార్య క్రమములో ప్రత్యక్షంగా ప్రతిరోజు దైవ వర్తమానాలు విని, మిమ్ములను చూచే ప్రభువు ఇచ్చిన ఈ గొప్ప భాగ్యాన్ని బట్టి ప్రభువైన క్రీస్తుకు స్తుతులు, మీకు వందనములు చెల్లిస్తున్నాము. "ఉత్తమమైన ప్రతి కార్యము చేయుటకు దేవుడు మీ ఎడల సమస్తమైన కృపను విస్తరింపచేయును గాక. 2కొరింథీ 9:8. "నీతి మంతులు వర్ధిల్లుట పట్టణానికి సంతోషకరము" సామెతలు 11:10

**ఇ. అబ్రహాము,**
ఫిలదెల్ఫియా ప్రార్థన మందిరం,
మీర్జాపురం, మెదక్ జిల్లా.

## Many Many happy returns of the day

భారతదేశములో దేవుడు భక్తసింగ్ గారిని, ఆచార్య ఆరార్కే మూర్తిగార్ని విగ్రహారాధికులలో నుండి భారతదేశ ప్రజలను నిజ దేవునివైపు నడిపించుటకు దేవుడు మోషేను ఏర్పరచుకున్నట్లుగా ఏర్పరచబడిన బలమైన సాధనము ఆరార్కే గారు. ఏలియావలె 98 సం॥లు జీవించి అనేక ఆత్మలను దేవుని వైపుకు నడిపించాలని నా ప్రార్థన.

**ఎ. మార్తమ్మ,**
విజయవాడ.

## దైవజనుడైన ఆరార్కే గార్కి జన్మదిన శుభాకాంక్షలు

దేవుని సేవలో ఇంకా మంచి ఆరోగ్యం ఇచ్చి టి.విలో జీవవాక్యం ద్వారా ఎంతో మంది ఆశీర్వదించబడాలని కోరుతూ..

సిస్టర్. జి. ప్రభావతి, సికింద్రాబాద్.

## ప్రియదైవజనులు ఆరార్కే గార్కి జన్మదిన శుభాకాంక్షలు.

మీరు మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని మా ప్రార్థన. మీరు ఆయురారోగ్యాలతో వుండి స్పందన పత్రిక, టివి కార్యక్రమాలలో మరెన్నో సందేశాలు అందించాలని కోరుతూ

మీ స్పందన పాఠకురాలు
**కె. అంజలి సతీష్,** సగంచెర్వు

## జన్మదిన శుభాకాంక్షలతో....

ప్రియమైన మూర్తిగారైన నా ఆత్మీయ తండ్రి గార్కి తమ పాత "దేవుడు మాట్లాడాడు" రేడియో కార్యక్రమ శ్రోత నిండువందనాలు. మీకు దేవుడు యింకా మంచి ఆరోగ్యం యివ్వాలని మా అనుదిన ప్రార్థనలతో

**యన్.డి. జయరాజ్ భాగ్యం,** తిరుపతి

## ఆచార్య ఆరార్కే గారి 80వ పుట్టినరోజు శుభాకాంక్షలు

యిలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయుష్షు ఆరోగ్యాలతో ప్రభువు సేవ చేయాలని ప్రార్థిస్తూ......

**టి. పాప,** కాకినాడ.



## జన్మదిన శుభాకాంక్షలతో....

రేడియోలో ఆరార్కే మూర్తిగారి ప్రసంగాలకు ఆకర్షితుడనై ఆత్మచేత ప్రేరేపించబడి ప్రతి రోజు వారి రేడియో ప్రసంగాన్ని మైక్‌లో అన్యమతస్థులు ఎక్కువగా వున్న మా గ్రామంలో వినిపించేవాడిని. ఎంతో మంది విని దీవించబడినారు. నవంబర్ 16, 1994లో ఆరార్కే గారు మాకు వివాహం చేసారు. మేము స్పందన పత్రిక అభిమానులం. మాగృహాన్ని 1999 డిసెంబర్ 17న ఆరార్కే గారు ప్రార్థించి, ప్రతిష్టించారు.

ఆచార్య ఆరార్కే వారి ఆశీర్వాదం వల్ల డా॥ దేవసహాయం గారి ప్రార్థనలు, పరిచర్య ద్వారా నా వివాహ విషయంలో, బిడ్డల విషయంలో, గృహం విషయంలో యేసునాధుడు నన్ను ఆశీర్వదించారు.

**పాస్టర్. జి. రాజేంద్రప్రసాద్,** తాటిపాక, తూ॥గో॥ జిలా



## ఆచార్య ఆరార్కే గారికి జన్మదిన శుభాకాంక్షలతో....

దైవజనులు మా ప్రాంతం వచ్చినప్పుడు వారికి ఆధిత్యమిచ్చే కృప ప్రభువు మా కిచ్చారు. ప్రభాకర్, తరువాత వివాహం 1999 డిసెంబర్ 17న మూర్తి నాయన గారు జరిగించారు. వారి ప్రార్థనలవల్ల మా కుటుంబం ఎంతో దీవించబడింది. వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

వి. సుందరమ్మ, రాజోలు



## ఆచార్య ఆరార్కే నాయనగారికి జన్మదిన శుభాకాంక్షలు

దైవజనులు మూర్తయ్య గారితో 1996 సం॥ నుండి వారితో సహవాసం కలిగివున్నాను. మా పరిచర్యలను ఎంతో ప్రేమించారు. కింగ్స్ చర్చ్ మినిస్ట్రీస్ సేవకులందర్ని ఎంతో వాక్యంతో బలపర్చారు. జనవరి 19న మా చెల్లి దేవమణి (26) పాముకాటువలన చనిపోయినప్పుడు 80 సం॥రాల వయస్సులో కూడా దుఃఖసాగరంలో వున్న నన్ను ఎంతో ఓదార్చి, ధైర్యపరిచారు. వారి ప్రేమను నేన్నడూ మరువలేను. ఆరార్కే గారితో పరిచయ భాగ్యం కలిగించిన మా ప్రియ దైవజనులు డా॥ దేవ గార్కి మరో సారి వందనాలు చెల్లిస్తూ.....

పాస్టర్ గొట్టి ముక్కల సమూయేలు,
చుండూరు



*Dear Loving Father,*
*Special People like you are*
*treasured by all, and this*
*comes to wish tyou all the*
*things in Life that will give*
*you true happiness*
*Happy Birthday*
*Your Child.*

***G.Raj Kumari***
*Sangareddy. Medak*

## దైవజనుడైన ఆరార్కే గార్కి జన్మదిన శుభాకాంక్షలు

దైవజనులు మూర్తి గారితో దాదాపు 17 సం॥ల నుండి స్పందన పత్రిక ద్వారా మా పరిచయస్తులు. అప్పటి నుండి వారి రేడియో పరిచర్యలు ద్వారా మేము మా కుటుంబములో ప్రభువును తెలుసుకొని దీవించబడ్డాము. ఇప్పటికి స్పందన పత్రికలోని ప్రతి అంశం మా ఆధ్యాత్మిక జీవితాలును ఎంతో ప్రోత్సాహపర్చుచున్నవి. దేవుడు వారికి మరింత ఆయుఆరోగ్యము ప్రసాదించాలని దేవునికి ప్రార్థన చేస్తున్నాము.

యం.కరుణాశాంతారామ్, కోరుకొండ

# దేవుని ఘనపర్చిన దైవజనుడు



మూర్తి అయ్యగారు నన్ను ఆత్మీయముగా ప్రోత్సహించి వారి పత్రిక స్పందనలో కొన్ని వ్యాసముల ద్వారా వ్రాయించి ప్రచురించినారు. వాటన్నింటిని సమకూర్చి దైవ సందేశాలు అను పుస్తకము ప్రచురించుటకు ప్రోత్సహించినారు. మంచి తెలుగు భాషలో బైబిలు గ్రంథమంతా విపులముగా అందరికి అర్ధమగునట్లు బోధించుటలో వారికివారే సమర్థులు.

ప్రేమ దయగల దేవుడు వారిని యింతవరకు కాపాడి 2008 ఫిబ్రవరి 29వ తారీఖున 80వ పుట్టిన రోజు జరుపుకొనుచున్న ఈ మంచి శుభ సందర్భమున వారికి నా శుభములు తెలుపుచు కృపగల ప్రభువును కృతజ్ఞతతో స్తుతిస్తూ – మూర్తి అయ్యగారు, అమ్మగారు, వారి కుటుంబము కొరకు, సేవకొరకు ప్రార్థించు చున్నాను. కీర్తనలు 92:14,15

**సహో॥ కె. పరమానందం**

**నన్ను ఘనపరచు వారిని నేను ఘనపరచుదును.** 1 సమూ.2:30

దేవుడు ఆంధ్రులకు అనుగ్రహించిన ఒక కానుక దైవజనులు మూర్తి అయ్య గారు

మా అల్లుడు డా॥ దేవసహాయం గారిని మూర్తి అయ్యగారు యౌవన ప్రాయంలో ఆత్మీయ తండ్రిగా సేవలో ప్రోత్సహించారు. దేవసహాయం గారి ద్వారా మూర్తిఅయ్య గారితో నాకు పరిచయ మేర్పడినది. వారితో మాటలాడునప్పుడు దేవుని వాక్యమును గురించిన సత్యాలు ఎన్నో నేర్చుకొన్నాను.

**ఆరార్కే గారు ఓ బైబిలు గని:-**

మూర్తి అయ్య గారు గొప్ప బైబిలు జ్ఞానియైనను ఆత్మీయ స్థితిలో చిన్న వాడినైన నాతో మాటలాడుటకు, అనేకమైన బైబిలు ప్రశ్నలకు విసుకక విపులముగా జవాబు చెప్పేవారు. లేశమైన అతిశయము లేనివారుగా, దైవ సేవ ఎట్లు చేయాలి, సువార్త వాక్యము యే విధముగా ప్రజలకు అందించాలి. ప్రభువు ప్రేమను యే విధముగా తెలియజేయాలని నేర్పిన ఆత్మీయ గురువు.



ఆరార్కే మూర్తి గారికి సత్కరిస్తున్న గాబ్రియేలు



